ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.11.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఉత్తరప్రదేశ్ అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని సందర్శిస్తారు.

2. భగవద్గీత సందేశం దేశ సరిహద్దులకే పరిమితం కాదని, అదొక సార్వత్రిక గ్రంథం అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

3. జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మొదటిసారి ఏడు సున్నపురాయి ఖనిజ బ్లాకుల వేలాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు.

4. కబడ్డీ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ లో భారత మహిళా జట్టు- చైనీస్ తైపీని ఓడించి వరుసగా రెండోసారి ప్రపంచ కప్‌ను సొంతం చేసుకుంది.

---------------------------

**PM AYODHYA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఉత్తరప్రదేశ్ అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని సందర్శిస్తారు. ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొంటారు. మహర్షి వశిష్ఠ, మహర్షి విశ్వామిత్ర, మహర్షి అగస్త్య, మహర్షి వాల్మీకి, దేవి అహల్య, నిషాద్‌రాజ్ గుహ, మాతా శబరి ఆలయాలు కలిగిన సప్తమందిర్‌ను ప్రధానమంత్రి సందర్శిస్తారని మా ప్రతినిధి తెలియజేశారు. అనంతరం, శేషావతార్ మందిరాన్ని సందర్శిస్తారు. ప్రధానమంత్రి మాతా అన్నపూర్ణ మందిరాన్ని సందర్శించి, రామ దర్బార్ గర్భగుడిలో ప్రత్యేక పూజలు

నిర్వహిస్తారు. మధ్యాహ్నం ప్రధానమంత్రి శ్రీరామ జన్మభూమి ఆలయ శిఖరంపై కాషాయ జెండాను ఎగురవేస్తారు.

**NSD**

-----------------------------

**PM - KURUKESHETRA**

గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్‌ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం కురుక్షేత్రాన్ని సందర్శిస్తారు. ఈ సందర్భంగా మోదీ ఒక ప్రత్యేక నాణెం, స్మారక స్టాంపును విడుదల చేస్తారు. ఈ దివస్‌ను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా స్మారక దినాన్ని పాటిస్తుంది. ప్రధానమంత్రి తన పర్యటన సందర్భంగా కొత్తగా నిర్మించిన పాంచజన్య భవనాన్ని కూడా ప్రారంభిస్తారు. సాయంత్రం దేశంలోని అత్యంత పవిత్రమైన తీర్థయాత్ర స్థలాలలో ఒకటైన బ్రహ్మ సరోవర్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**NSD**

-----------------------------

**HARYANA-RAJNATH**

భగవద్గీత సందేశం భారత్ సరిహద్దులకే పరిమితం కాదని, ఇది సార్వత్రిక గ్రంథం అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భగవద్గీతలో పేర్కొన్న విధంగా "స్వధర్మం" అనే అంశంపై కురుక్షేత్ర విశ్వవిద్యాలయం, విదేశాంగ మంత్రిత్వ శాఖ, కురుక్షేత్ర అభివృద్ధి బోర్డు సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ గీతా సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. భగవద్గీత మనందరి జీవితాలను ప్రభావితం చేసిందని, హర్యానా ప్రభుత్వం భగవద్గీత ప్రచారానికి పూర్తిగా మద్దతు ఇస్తోందని, మన యువ తరం చైతన్యాన్ని మేల్కొల్పడంలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయిని ఆయన అన్నారు. గీత బోధనలు

మానవాళి అభ్యున్నతి కోసం 5 వేల సంవత్సరాల క్రితం ఇవ్వబడిన జ్ఞానం అని రక్షణ మంత్రి అన్నారు.

**BYTE – RAJNADH SINGH**

**NSD**

----------------------------

**PREZ-DINNER**

53వ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ సూర్యకాంత్ గౌరవార్థం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ B.R గవాయ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, తదితరులు ఈ విందుకు హాజరయ్యారు.

**NSD**

----------------------------

**GOYAL-INTERACTION**

దేశ ఔషధ రంగంలో నియంత్రణ చట్రాలను పటిష్టం చేయడం, వృద్ధిని వేగవంతం చేయడంపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ నిన్న ఔషధ రంగ పరిశ్రమల భాగస్వాములతో సంభాషించారు. ఈ సందర్భంగా, ఆవిష్కరణలపై పరిశ్రమ దృక్పథాలు, డేటా రక్షణ, పెట్టుబడి నిబద్ధతలు, దేశంలో తయారీని పెంచే అవకాశాలను చర్చించినట్లు మంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు. పోటీతత్వాన్ని పెంచే, అధిక-నాణ్యత పెట్టుబడులను ఆకర్షించే, ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించే ఔషధ రంగాన్ని నిర్మించాలన్న ప్రభుత్వాల సంకల్పాన్ని పీయూష్ గోయల్ పునరుద్ఘాటించారు.

**NSD**

----------------------------

**J&K-EMPLOYMENT**

జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మొదటిసారి ఏడు సున్నపురాయి ఖనిజ బ్లాకుల వేలాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఉప ముఖ్యమంత్రి సురిందర్ చౌదరి సంయుక్తంగా ప్రారంభించారు. ఇది బలమైన కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యాన్ని, ఈ ప్రాంత వ్యూహాత్మక ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. వేలం కోసం రాజౌరి, పూంచ్, అనంతనాగ్ జిల్లాల్లో సుమారు 314 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న మొత్తం ఏడు సున్నపురాయి బ్లాకులను గుర్తించినట్లు మా ప్రతినిధి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... మొదటిసారిగా సున్నపురాయి బ్లాక్ వేలం ప్రారంభించడంతో, జమ్మూ కాశ్మీర్ ఇప్పుడు దేశంలోని ఖనిజ కార్యాచరణ పటంలోకి వచ్చిందని అన్నారు. ఇది ఆ ప్రాంతం అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలుకుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**VAISHNAW-UP TRAIN SERVICE**

ఉత్తరప్రదేశ్ బాగ్‌పత్‌లోని బరౌత్ నుంచి ఢిల్లీ, షామ్లి మధ్య రెండు MEMU రైలు సేవలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ రైలు సేవలు ప్రారంభించడం వల్ల ఈ ప్రాంతంలోని రోజువారీ ప్రయాణికులు, విద్యార్థులు, రైతులు, నిపుణులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ రైళ్లు మెరుగైన ప్రయాణ సౌకర్యాలను కల్పించడంతో పాటు, అనుసంధానాన్ని మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 25 కోట్ల రూపాయల వ్యయంతో షామ్లి స్టేషన్‌ను ఆధునీకరించి, ప్రపంచ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ-షామ్లి రైలు మార్గాన్ని డబ్లింగ్ చేస్తున్నట్లు అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.

**BYTE – ASHWINI VAISHNAV**

**NSD**

----------------------------

**RABI CROPS-DATA**

దేశవ్యాప్తంగా ఈ నెల 21వ తేదీ నాటికి 306 లక్షల హెక్టార్లకు పైగా రబీ పంటలు సాగు చేసినట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. గతేడాది ఈ సమయానికి 68.15 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పప్పుధాన్యాలు సాగు చేయగా, ఈ ఏడాది 73.36 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేసినట్లు పేర్కొంది. రబీ పంట సాగు విస్తీర్ణంపై వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ నిన్న ప్రగతి నివేదికను విడుదల చేసింది. శ్రీ అన్నా, తృణధాన్యాలు 19.69 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేసినట్లు పేర్కొంది. నూనెగింజల సాగు విస్తీర్ణం 76.64 లక్షల హెక్టార్లు దాటిందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

**EC - SIR**

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ రెండవ దశ ప్రారంభించినప్పటి నుంచి ఓటర్లకు 99 శాతానికి పైగా గణన ఫారమ్‌లను పంపిణీ చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి, లక్షద్వీప్, అండమాన్- నికోబార్ దీవులు మొత్తం 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ నెల 4న రెండవ దశ ఓటర్ల జాబితా ప్రారంభమైంది. కాగా, ఇప్పటివరకు 50 కోట్ల 50 లక్షలకు పైగా గణన ఫారమ్‌లను పంపిణీ చేసినట్లు పేర్కొంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న తుది ఓటర్ల జాబితా ప్రచురణతో ఓటర్ల జాబితా సవరణ ముగుస్తుందని ఎన్నికల సంఘం తెలిపింది.

**NSD**

----------------------------

**KABADDI-INDIA**

2025 కబడ్డీ ప్రపంచ కప్ లో నిన్న ఢాకాలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భారత మహిళా జట్టు- చైనీస్ తైపీని 35-28 తేడాతో ఓడించి వరుసగా రెండవసారి ప్రపంచ కప్‌ను సొంతం చేసుకుంది. సెమీఫైనల్లో భారత్ - ఇరాన్ ను 33-21 తేడాతో ఓడించి, గ్రూప్-దశలోని నాలుగు మ్యాచ్‌లను క్లీన్ స్వీప్ చేసింది. చైనీస్ తైపీ గ్రూప్ Bలో అగ్రస్థానంలో నిలిచి, ఆతిథ్య బంగ్లాదేశ్ ను 25-18 తేడాతో ఓడించి ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఈ టోర్నమెంట్ లో 11 దేశాలు పోటీ పడగా, భారత్ - చైనీస్ తైపీ తమ గ్రూపుల నుంచి నాకౌట్ రౌండ్లకు చేరుకున్నాయి.

**NSD**

----------------------------

**PM- WOMEN'S KABADDI**

కబడ్డీ ప్రపంచ కప్ ను కైవసం చేసుకొని, దేశం గర్వపడేలా చేసిన భారత మహిళల కబడ్డీ జట్టును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఈ సందర్భంగా, భారత జట్టు అసాధారణ ధైర్యం, నైపుణ్యాలు, అంకితభావాన్ని ప్రదర్శించిందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**SJ ::AARTI MP-I 25.11.2025**

**PM AYODHYA**

Prime Minister Narendra Modi will visit Shri Ram Janmbhoomi Mandir in Ayodhya, Uttar Pradesh today. He will participate in the flag hoisting ceremony at Shri Ram janmabhoomi Temple.

Aakashvani correspondent reports that Prime Minister will visit Saptmandir which houses temples related to Maharshi Vashishtha, Maharshi Vishwamitra, Maharshi Agastya, Maharshi Valmiki, Devi Ahilya, Nishadraj Guha and Mata Shabari. This will be followed by a visit to Sheshavtar Mandir.

Later Prime Minister will visit Mata Annapurna Mandir and perform

Darshan and Pooja at Ram Darbar Garbh Grah, which will be followed by Darshan at Ram Lalla Garbha Grah.

At around 12 noon, Prime Minister will ceremonially hoist a saffron flag on the Shikhar of the sacred Shri Ram Janmbhoomi Temple in Ayodhya, symbolizing the completion of the temple's construction and ushering in a new chapter of cultural celebration and national unity.

**VC -SUSHIL**

***Dhwajarohan programme is taking place on the auspicious Panchami of the Shukla Paksha in the month of Margashirsha, coinciding with the Abhijit Muhurat of Shri Ram and Maa Sita's Vivah Panchami. This date also marks the martyrdom day of Guru Tegh Bahadur Ji, the ninth Sikh Guru, who meditated in Ayodhya for 48 uninterrupted hours in the 17th century. The right-angled triangular flag, measuring ten feet in height and twenty feet in length, bears the image of a radiant Sun symbolizing the brilliance and valour of Bhagwan Shri Ram, with an 'Om' inscribed on it along with image of Kovidara tree.***

**SUSHIL CHANDRA TIWARI AAKASHWANI NEWS AYODHYA**

**SUSHIL CHANDRA TIWARI, AYODHYA , MAIL, 0516HRS**

**GAURAV : MEENU EP-I**
**24.11.2025**
**J&K-EMPLOYMENT**

In Jammu and Kashmir the first-ever auction of seven limestone mineral blocks in the Union Territory was launched jointly by Union Minister of Coal & Mines, G. Kishan Reddy, Chief Minister Omar Abdullah and Deputy Chief Minister, Surinder Choudhary, reflecting strong Centre-State partnership and the strategic importance of this initiative for the region. Akashvani Jammu Correspondent reports that a total of seven limestone blocks, covering approximately 314 hectares, were identified across Rajouri, Poonch and Anantnag districts for the launch. While addressing the audience, Mr Reddy said that with the first ever launch of Limestone block auction, J&K has now come on the mineral action map of the country. He added that this auction in J&K will usher a new era of development in the J&K. Omar Abdullah while addressing the audience said that the backward areas especially of Poonch and Rajouri will see development and will lead to growth of the ancillary industry in the region.

**<>N. Gulshan Raina / Jammu /MAIL/2041 HRS.**

**SJA NP-1**
**24.11.2025**
**PREZ-DINNER**

President Droupadi Murmu today hosted a dinner at Rashtrapati Bhavan Cultural Centre in honour of the newly sworn-in Chief Justice of India (CJI) Justice Surya Kant. On the occasion, Vice President C.P. Radhakrishnan, Defence Minister Rajnath Singh, Union Home Minister Amit Shah, former CJI Justice Bhushan Ramkrishna Gavai and other dignitaries, including Judges of the Supreme Court and Chief Justices of the High Courts, also attended the dinner.

**<><>RISHU/ANAND/2227HRS**

**SJA NP-I**
**24.11.2025**
**GOYAL-INTERACTION**

Commerce and Industry Minister, Piyush Goyal, today interacted with stakeholders from India's pharma ecosystem, focusing on strengthening the regulatory frameworks and accelerating growth. In a social media post, Mr Goyal said that they discussed industry perspectives on innovation, data protection frameworks, investment commitments and opportunities to scale manufacturing in India. He also reiterated the government’s resolve to build a future-ready, innovation-led pharma sector that boosts competitiveness, attracts high-quality investments and delivers affordable, world-class healthcare solutions.

**ARZOO/2350 HRS**

**SJ MP-II 25-11-25**

**KABADDI-INDIA**

In Kabaddi, India won its second consecutive Women’s Kabaddi World Cup in Dhaka, defeating Chinese Taipei 35-28 in a dominant final performance. India swept all four group-stage matches before beating Iran

33-21 in the semifinals. Chinese Taipei also entered the final unbeaten, having topped Group B and defeated hosts Bangladesh 25-18 in the semis.Eleven countries competed in the tournament, with India and Chinese Taipei advancing from their groups to the knockout rounds. Prime Minister Narendra Modi hailed India's 2025 Women's Kabaddi World Cup win, praising the team's grit and skill. He said their triumph will inspire young athletes to dream bigger and aim higher.

**CB/IANS/0437/HRS**

**SJ MP-I**
**25-11-2025**
**RABI CROPS-DATA**

The government said that Rabi crops have been sown across over 306 lakh hectare area as of the 21st of this month. The Ministry of Agriculture in a statement said that over 73.36 lakh hectare area coverage under Pulses has been reported compared to 68.15 lakh hectare area during the corresponding period of last year. The Department of Agriculture and Farmers' Welfare today released the progress report on area coverage under Rabi crop . Shri Anna and Coarse Cereals were cultivated in more than 19.69 lakh hectares. The area sown with Oilseeds crossed over 76.64 lakh hectares.

**CB/PRIYA/2118HRS**

**SJ 25.11.2025**
**EC - SIR**

The Election Commission has said that over 99 per cent enumeration forms have been distributed among electors since the launch of Special Intensive Revision (SIR) Phase two. The commission said that more than 50 crore 50 lakh enumeration have been distributed so far. The second phase of SIR of electoral rolls has commenced on 4th of this month in nine States and three Union territories. These states and UTs are Chhattisgarh, Goa, Gujarat, Kerala, Madhya Pradesh, Rajasthan, Tamil Nadu, Uttar Pradesh, West Bengal, Puducherry, Lakshadweep, Andaman and Nicobar Islands. The large-scale revision of the electoral rolls will conclude with the publication of the final voter list on 7th February next year.

**VAISHNAW-UP TRAIN SERVICE**

Union Minister of Railways Ashwini Vaishnaw today flagged off two MEMU train services between Delhi and Shamli from Baraut, Baghpat in Uttar Pradesh. These MEMU trains will provide better travel options for students and professionals, improve connectivity, and boost the region's economy.

Speaking at the occasion, Mr. Vaishnaw said that the launch of these services will benefit daily commuters, students, farmers, and professionals in the region through improved mobility. Mr. Vaishnaw also informed that Shamli station is being upgraded to a modern and world-class level at a cost of 25 crore rupees under the Amrit Bharat Station scheme. The Railway Minister also announced the doubling of the Delhi-Shamli rail line.

**S/B- ASHWINI VAISHNAW**

The Minister further highlighted that over 5 thousand kilometres of new tracks have been built in Uttar Pradesh since 2014 and the state has also achieved 100 percent electrification of railway lines. He said, for the convenience of passengers, 154 elevators and 156 escalators have been installed at various stations, and WiFi facility has been provided at 771 stations in Uttar Pradesh.

**PRIYA/ANAND/1928 HRS**

**HARYANA-RAJNATH**

Defence Minister Rajnath Singh said that the message of the Gita is not limited to the borders of India; it is a universal scripture. The Gita has influenced the lives of all of us. The Haryana government is fully supporting the promotion of the Gita. Such events play an important role in awakening the consciousness of our young generation.

Shri Rajnath Singh was addressing the International Gita Conference organized today under the joint auspices of Kurukshetra University, the Ministry of External Affairs, and the Kurukshetra Development Board on the theme of "Swadharma" (devotion to duty, peace, goodwill, and the spirit of Swadeshi) as stated in the Bhagavad Gita.

The Defence Minister said that the teachings of the Gita are knowledge given more than 5,000 years ago for the upliftment of all

humanity. If one wants to understand the soul of India, one must search for it in the dust of Kurukshetra. This land is not a part of geography. Even today, standing here, it feels as if Krishna's words still echo in the winds of Kurukshetra.

**GAURAV** **EP-I**

**24.11.2025**

**PM- WOMEN'S KABADDI**

Prime Minister Narendra Modi has congratulated the Indian Women's Kabaddi Team for winning the Kabaddi World Cup 2025, making the nation proud. In a social media post, Mr Modi said that the team has showcased outstanding grit, skills and dedication. The Prime Minister added that the victory of the Kabaddi team will inspire countless youngsters to pursue Kabaddi, dream bigger and aim higher.

**<><>ARZOO/PRIYA/2020 HRS**